• గిరిజనులకు తప్పని తాగునీటికష్టాలు

వానకాలంలోనూ గిరిజనులకు నీటి కష్టాలు తప్పలేదు. పది హేను రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం మెడుకుంద్యా తండాలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కిలో మీటరు దూరంలోని చెరువు నుంచి తాగేందుకు నీటిని తెచ్చుకుంటున్నారు. చెరువు నీటిని వాడటం వల్ల పిల్ల లకు వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు సోకుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.
– వట్‌పల్లి

• పట్టాల మధ్యలో మృత్యుంజయురాలు

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండ లంలోని ఓ తండాకు చెందిన గిరిజన మహిళ ఆదివారం సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తు న్నది. నవంద్గి (బషీరాబాద్) రైల్వేస్టే షన్ సమీపంలో పట్టాలు దాటుతుం డగా.. వేగంగా గూడ్స్ రైలు దూసుకొ చ్చింది. దీంతో గమనించిన ఆమె ధైర్యం చేసి పట్టాల మధ్యలో పడుకు న్నది. రైలు వెళ్లిపోయాక పైకి లేచింది. దీంతో అక్కడ ఉన్న వారు ఆమె ధైర్యాన్ని మెచ్చుకున్నారు.
– బషీరాబాద్

మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచాలి

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

చిక్కడపల్లి, ఆగస్టు 25 : మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.వెయ్యి వేతనం 3వేలకు పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వంట కార్మి కలకు 10వేలు ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న రేవంత్‌రెడ్డి అమలుచేయ కుండా మోసగించారని మండిపడ్డారు. ధర్నాకు మల్కాజిగిరి ఎంపీ ఈటల మద్దతు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మాండ్లుచారి, ప్రధాన కార్యదర్శి బాబాయి, భా రతి, సంతోష, మంజుల, శేషన్న పాల్గొన్నారు.

• మున్నూరుకాపుల మౌనదీక్ష

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన తమకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని మున్నూరు కాపు కుల స్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఆదివారం మౌనదీక్ష చేపట్టారు.
– మద్నూర్

డెంగ్యూతో యువకుడి మృతి

విషజ్వరంతో చిన్నారి..

రామారెడ్డి/కొత్తగూడ, ఆగస్టు 25: రాష్ట్రంలో డెంగ్యూ, విషజ్వరాల బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఆదివారం డెంగ్యూతో యువ కుడు, విషజ్వరంతో చిన్నారి మృతిచెం దారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు చెందిన చిలుక నరేశ్(28) ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడికి మూడ్రోజుల క్రితం జ్వరం రావడంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. పరిస్థితి విషమించగా హైదరా బాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ ఆదివారం మృతిచెందాడు. మహ బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం హనుమాన్‌తండాకు చెందిన భూక్యా రాజేందర్–సంధ్య దంపతుల కూతురు రూప(18 నెలలు)కు ఐదురోజుల క్రితం జ్వరం రావడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుం డగా మృతి చెందింది.

అమెరికాలో సూర్యాపేట జిల్లా వాసి మృతి

సూర్యాపేట, ఆగస్టు 25(ఆత్మ కూర్.ఎస్) : సూర్యాపేట జిల్లా ఆత్మ కూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ (39) అమెరికా లోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ప్రవీణ్ ఐదేండ్ల క్రితం టీచర్‌గా అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ప్రవీ ణ్‌కుమార్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో మునిగి మృతి చెందినట్టు అతడి భార్య కుటుంబ సభ్యులకు తెలిపింది.

నల్లగొండ దవాఖానలో మరో దారుణం

- డాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రసవంలోనే శిశువు మృతి!
- ప్రైవేట్‌కు తరలిస్తుండగా అడ్డగించి ప్రసవం చేసిన వైద్యులు
- డాక్టర్లు, నర్సుల నిర్లక్ష్యమేనంటూ బాధితుల ఆందోళన
- కుర్చీలో గర్భిణి ప్రసవం ఘటన మరువక ముందే..

మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు శ్రీలత భర్త రాజు

రామగిరి, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో మరో దారుణ ఘటన చోటుచేసుకు న్నది. కుర్చీలో గర్భిణి ప్రసవం జరిగిన విషయం మరువకముందే వైద్యులు, సిబ్బంది నిర్వాకంతో మరో మహిళ గర్భంలోనే శిశువు మృతిచెందింది. శ్రీలత భర్త రాజు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం గారకుంట పాలేనికి చెందిన చెరుకుపల్లి శ్రీలతను ప్రసవం కోసం కుటుంబ సభ్యులు శుక్రవారం నల్ల గొండలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసు కొచ్చారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు వైద్యులు పట్టించుకోకపోవడంతో ఆందో ళన చెందిన బాధితులు ప్రైవేట్ దవాఖానకు తీసు కెళ్తుండగా సిబ్బంది, డ్యూటీ డాక్టర్ అడ్డగించారు. హడావిడిగా రాత్రి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తుండగానే మగ శిశువు గర్భంలోనే మృతిచెందింది. సకాలంలో వైద్యం అందకపోవ డంతోనే శిశువు చనిపోయినట్టు బాధితులు ఆరో పిస్తూ ఆందోళనకు దిగారు. శిశువు శరీరంపై గాయాలున్నాయని, వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం ఇదే దవాఖానలో 'కుర్చీలోనే ప్రసవం' ఘటనకు సంబంధించి అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సంబంధిత డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దాంతో శనివారం డాక్టర్లు మూకుమ్మడిగా సెలవులు పెట్టడంతో వైద్య సేవలు కొనసాగలేదు. ఈ క్రమంలోనే శ్రీలత మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రావడం.. సరైన సమయంలో వైద్యం అందక పోవడం, ఆపరేషన్ చేస్తున్న క్రమంలో శిశువు మృతి చెందడంతో ఈ దవాఖాన పేరు మరోమారు చర్చల్లోకి ఎక్కింది. రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, దవా ఖాన ఎదుట ధర్నాకు దిగారు.

బాలికపై బాలుడి లైంగికదాడి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 25 : 16 ఏండ్ల బాలుడు.. 13ఏండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఈ ఘటన కుమ్రంభీం జిల్లా కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. డీఎస్పీ సదయ్య కథనం ప్రకారం.. ఆసిఫాబాద్‌కు చెందిన ఓ బాలుడు మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఓ బాలికతో స్నేహం చేసి ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఇటీవల వీడియోకాల్ చేసి నగ్నంగా కన్పిస్తూ మాట్లాడాలని కోరాడు. మొదట ఒప్పుకోని ఆ బాలిక తర్వాత అంగీకరించింది. ఆమె ఫోన్‌లో నగ్నంగా కన్పించగా స్క్రీన్ షాట్స్ తీశాడు. తరువాత ఆ ఫొటోలు చూపించి బ్లాక్‌మె యిల్ చేసి లైంగికదాడి చేశాడు. విషయం తెలుసు కున్న బాలిక తండ్రి 23న పోలీసులకు ఫిర్యాదు చేయగా, అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, ఇన్ చార్జి జువెనైల్ జస్టిస్ బోర్డు ఆసిఫాబాద్ కోర్టు ఎదుట హాజరుపర్చారు.



అన్నారం బరాజ్ పై భాగంలో సర్వే చేస్తున్న బృందం

అన్నారం బరాజ్‌లో ఏడీసీపీ సర్వే

కాళేశ్వరం, ఆగస్టు 25 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం పరిధిలోని అన్నారం బరాజ్‌లో ఏడీసీపీ (ఎకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొఫైలర్) బృందం సర్వే చేపట్టింది. సీడబ్ల్యూపీఆర్ఎస్ పుణె, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు మేరకు బరాజ్‌లో వరద ఎంత వస్తున్నది.. ఎంత నీరు బరాజ్ దిగువకు వెళ్తున్నది.. బరాజ్ పై భాగంలో రెండు కిలోమీటర్ల మేరకు బోట్ సాయంతో సర్వే చేశారు. ఈ సర్వే పూర్తవడానికి మరో 10 నుంచి 15 రోజులు పట్టనున్నదని తెలిసింది. ఈ సర్వే రిపోర్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం, సీడబ్ల్యూపీఆర్ఎస్ పుణెకు అందిచన్నుట్లు తెలిసింది. ఈ సర్వే బృందంలో సురేశ్, మూర్తి పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రేఖ అశోక్

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

గణపురం, ఆగస్టు 25 : ప్రతి గ్రామంలో సమష్టిగా ముందుకు వచ్చి సీసీ కెమె రాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై రేఖా అశోక్ సూచించారు. మండలంలోని లక్ష్మీరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటి యజమాని భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో రెండో ఎస్సై లాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉద్యమ కళాకారుడు

మెరుగైన వైద్యానికి దాతల సాయం కోసం ఎదురుచూపులు

ఐసీయూలో చికిత్స పొందుతున్న పవన్

ఇనుగుర్తి, ఆగస్టు 25 : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాలికి గజ్జెకట్టి, భుజాన గొంగడి వేసి తన ఆట పాటలతో ప్రజలను చైతన్య పరిచిన ఉద్యమ కళాకారుడు ఆప దలో ఉన్నాడు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన తమ్మడపల్లి పవన్(32) అనారోగ్యంతో మంచంపట్టాడు. కొంత కాలంగా పవన్ న్యూమోనియా వ్యాధితో బాధపడుతు న్నాడు. ఇటీవల అతడి ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు హైద రాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించగా, చికిత్స పొందుతున్నాడు. ఇప్పటికే వైద్యానికి రూ.3 లక్షలు ఖర్చయ్యాయని, మెరుగైన వైద్యానికి మరో రూ.5లక్షలు అవసమవుతాయని డాక్టర్లు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు. తమది నిరు పేద కుటుంబమని, మెరుగైన వైద్యం అందించడానికి డబ్బులు లేక ఇబ్బంది పడు తున్నామని, దాతలు ముందుకొచ్చి తమ కొడుకు ప్రాణాలు కాపాడాలని పవన్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఫోన్ పే, గూగుల్ పే చేయదలచిన వారు 8106739365 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మేడిగడ్డ బరాజ్‌కు స్వల్పంగా పెరిగిన ప్రవాహం

మేడిగడ్డ బరాజ్‌లో దిగువకు వెళ్తున్న వరద

మహదేవపూర్, ఆగస్టు 25 : జయశం కర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలోని మేడి గడ్డ బరాజ్‌కు వరద ప్రవాహం స్వల్పంగా పెరిగింది. శనివారం బరాజ్ ఇన్‌ఫ్లో 1,31,740 క్యూసెక్కులు ఉండగా, ఆది వారం 2,21,410 క్యూసెక్కులకు పెరి గింది. బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరద నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద ప్రవాహం బరాజ్ రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 91.50 మీటర్ల ఎత్తులో ప్రవహి స్తుంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని భారీ నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. ఇక అన్నారం బరాజ్‌కు మానేరు, చిన్న చిన్న కాల్వల ద్వారా 2300 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్లు 66 గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు.

పెరుగుతున్న గోదావరి వరద

కన్నాయిగూడెం: ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క బరా జ్ వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమంగా పెరు గుతున్నది. ఆదివారం ఎగువ నుంచి 2,77,500 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, మొత్తం 59 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు వదు లుతున్నారు. బరాజ్ పూర్తిస్థాయి నీటిమట్టం 83 మీ టర్లు ప్రస్తుతానికి 76.80 మీటర్లకు చేరి ప్రవ హిస్తున్నది. కాగా, దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ఫేస్–3లోని మూడు మోటర్లతో జరుగుతున్న గోదావరి నీటి పంపింగ్‌ను ఆదివారం బంద్ చేశారు. ఇప్పటివరకు ఈ సంవత్సరానికి సాగునీ టికోసం 1.315 టీఎంసీల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌కు తరలించినట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.

కాళేశ్వరం వద్ద పెరుగుతున్న గోదావరి

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కాళే శ్వరం వద్ద గోదావరి ప్రవాహం పెరుగుతున్నది. ఆది వారం ఉదయం 1.25 లక్షల క్యూసెక్కులుగా పారిన నది సాయంత్రానికి 2.21లక్షల క్యూసెక్కుకు పెరి గింది. గత పది రోజుల నుంచి నిలకడగా ఉన్న గోదావరి నది ఆదివారం నుంచి క్రమంగా పెరుగు తున్నది. అలాగే పుష్కరఘాట్ వద్ద 8.520 మీటర్ల ఎత్తులో పారుతున్నది.

కేయూలో బీపీ మండల్‌కు నివాళి

బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 25: కాకతీయ విశ్వవిద్యా లయ బీసీసెల్, మహాత్మా జ్యోతిరావు పూలే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫర్మే షన్ సెల్ ఆధ్వర్యంలో కేయూలో బీపీ మండల్ 106వ జయంతి నిర్వహించారు. బీపీ మండల్ చిత్రపటానికి రిజిస్ట్రార్ మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవా లని, విలువలకు కట్టుబడిన వ్యక్తి బీపీ మండల్ అన్నారు. వాసుదేవారెడ్డి, యూనివర్సిటీ ఇంజినీర్ పొన్నాల రామయ్య, కోలా శంకర్, తేజావత్ జావేర్, విశ్రాంత ఆచార్యులు రవీందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ

కేయూ కేంద్ర గ్రంథాలయం, విశ్వవిద్యాలయం లోని ఇతర ప్రాంతాల్లో టాయిలెట్లు, వాష్‌రూ మ్‌లు, రెస్టరూమ్‌ల నిర్మాణ పనులకు రిజిస్ట్రార్ మల్లారెడ్డి భూమిపూజ చేశారు. యూనివర్సిటీలో మొత్తం 10 టాయిలెట్ బ్లాకులు ఒక్కొక్కటి రూ.10.50లక్షలతో నిర్మిస్తున్నామని, యూనివ ర్సిటీ లైబ్రరీలో 3, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో 2, స్పోర్ట్స్ బోర్డులో 2, లేడీస్ హాస్టల్‌లో 1, అడ్మి నిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో 2 చొప్పున అలాగే ప్రతి బ్లాక్‌లో వాష్ బేషిన్ ఏర్పాటు చేస్తున్నామని, 6 నెలల్లో నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులో తెస్తామని అభివృద్ధి అధికారి వాసుదేవారెడ్డి వెల్ల డించారు. ఇజాక్ ప్రభాకర్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

గీసుగొండ, ఆగస్టు 25: కొమ్మాల స్టేజీ వద్ద గంజాయిని పట్టుకున్నట్లు సీఐ బాబులాల్ తెలి పారు. హలవత్ నరసింహ గంజాయితో బస్సు ఎక్కేందుకు వేచి ఉన్నాడు. ఈ క్రమంలో పక్కా సమాచారంతో పోలీసులు అతడిని పట్టుకొని చెక్ చేయగా, 900 గ్రాముల గంజాయి లభించింది. అత డి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పునరావాస కేంద్రాలకు నిరాశ్రయుల తరలింపు

వరంగల్, ఆగస్టు 25: గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్, హనుమకొండ నగరాల్లో నిరాశ్రయులుగా రోడ్డుపై జీవిస్తున్న వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. సీడీఎంఏ ఆదేశాల మేరకు మెప్మా, జీడబ్ల్యూఎంసీ అధికారులు రాత్రి సమయంలో వరంగల్ రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, పోస్టాఫీసు సెంటర్లలో 18 మంది నిరాశ్రయులను గుర్తించి, క్రిస్టియన్ కాలనీలోని పట్టణ నిరాశ్రయుల పునరా వాస కేంద్రానికి తరలించినట్లు వెల్లడించారు. హనుమకొండలోని బస్‌స్టేషన్, చౌరస్తాలో 12 మందిని గుర్తించి పలివేల్పులలోని పునరావాస కేంద్రానికి తరలించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి కోలా రాజేశ్‌కుమార్, మెప్మా టీఎంసీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులను గుర్తిస్తున్న మెప్మా సిబ్బంది

ఐదు గేదెల అపహరణ

ఖిలావరంగల్, ఆగస్టు 25: ఐదు గేదెలు అపహరణకు గురైన ఘటన ఆది వారం వెలుగుచూసింది. మిల్స్‌కాలనీ సీఐ పీ మల్లయ్య కథనం ప్రకారం.. తుమ్మల కుంట కొత్తవాడకు చెందిన పేరబోయిన సమ్మయ్య ఉర్సుగుట్టకు ఐదు పాడి గేదె లను మేత కోసం ఈ నెల 22న తీసుకె ళ్లాడు. వాటిని అక్కడే ఉంచి భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి గేదెలు కనిపించలేదు. వెతికినా ఆచూకీ తెలియలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వాజేడు, ఆగస్టు 25 : మండలంలోని పూసూరు, ముళ్లకట్ట గోదావరి బ్రిడ్జిపై ఆదివారం రాత్రి వాజేడు నుంచి ఏటూర్‌నాగారం వెళ్తున్న సఫారి వాహనం, ఏటూర్‌నాగారం నుంచి వాజేడు వైపు వస్తున్న బైక్ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో బైక్ పైఉన్న వ్యక్తి కింద పడగా, రోయ్యిరు గ్రామానికి చెందిన టీ మధుకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై హరీశ్ ఘటనాస్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని 108లో ఏటూర్‌నా గారం దవాఖానకు తరలించారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీసాయిరామ్ - మల్కాజిగిరి
PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆల్టిమేట్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
Cinepolis సుధ - శాలిబండ
INOX ఏవాక్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్వనెక్స్ మాల్ - కూడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
INOX PRISM మాల్ - గచ్చిబౌలి
మిరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - ఐడీఎల్
మిరజ్ సినిమాస్ - చంచల్‌గూడ
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
AMB ఎఎంబి ఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
SVC ఎస్వీఎం & ఇంద్రనాగేంద్ర - కర్నూల్
తారకరామ - కాచిగూడ
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీమార్క్ - ఆర్.సి.పురం
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
JP జెపి ఎ/సి - చందానగర్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ముక్తాసెన్సేషన్ - భైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
వైజయంతి ఎ/సి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అలంకార్ - లంగర్‌హౌస్
విజేత 70 ఎ/సి - బోరబండ
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ ఎ/సి - బాలాపూర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
ముక్తా 35 ఎ/సి - అబిడ్స్
సాయిపూజ - సూరారం
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
స్వప్న ఎ/సి - కాటేదాన్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గణేష్ ఎ/సి - శంషాబాద్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పీవీఆర్‌యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
SVC హన్మకొండమంజీర - హనుమకొండ
SVC దేవి 70 ఎ/సి - జనగాం
భవాని ఎ/సి - కాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ ఎ/సి - పరకాల
ASIAN రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
సుజన ఎ/సి - చిట్యాల్

నిజామాబాద్ జిల్లా
లలిత మహల్ - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పీవీఆర్ వేణు - నిజామాబాద్
పీవీఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ

మహబూబ్‌నగర్ జిల్లా
AVD తిరుమల-మహబూబ్‌నగర్
ASIAN శ్రీనివాస - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
SVC మల్లిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం ఎ/సి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - వాజ
SVC వెంకటేశ్వర - ఆమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్

నల్గొండ జిల్లా
SVC సత్యరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట్
తిరుమల మల్టిప్లెక్స్ - సూర్యాపేట్
ASIAN శ్రీనివాస - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
శ్రీభవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ళ

రాయచూర